# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరిచిన అంశములను చర్చించుటకుగాను **ది.22-01-2015 గురువారము ఉదయం గం.11.00లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 19-01-2015.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/248- ది.08-01-2015 గురువారము ఉదయం గం.11.00లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/249- విజయవాడ నగరపాలక సంస్థచే జక్కంపూడి నందు JNNURM పథకము ద్వారా నిర్మితమైన G+3 గృహ సముదాయులలో నివసించు లబ్దిదారులకు ది. 01.07.2014 నుండి 30.09.2014 వరకు 3 నెలలకు 6 ట్రాక్టర్లతో 4000 లీటర్ల కెపాసిటి గల రక్షిత మంచినీటిని సంఫరా చేయుటకు గాను రూ.19,30,000/- లకు అంచనాలను కమీషనరు వారిచే పరిపాలన అనుమతులు పొందుట జరగినది. సదరు అంచనాలు e' Procurement ద్వారా టెండర్లను ఆహ్వానించి ఖరారు చేయుట జరిగినది. తదుపరి కాలము అనగా 01-10-14 నుండి 31.12.14 వరకు మంచినీరు సరఫరా చేయుటకు తయా చేయబడిన అంచనాల మొత్తము రూ.19.30 లక్షలకు కూడా కమీషనరు గారిచే పరిపాలనా అనుమతులను ది.08-08-2014న పొందుట జరిగినది. 10/2014 నుండి12/14 కాలమునకు టెండరు ప్రక్రియ పూర్తికానందున మంచినీటి సరఫరా అత్యవసరము అగుట వలన ఉన్నతాధికారుల ఆదేశముల ననుసరించి కొత్త కాంట్రాక్టరు వచ్చే వరకు మంచినీటి సరఫరాను నిరాటంకముగా చేయుటకు అప్పటికే సరఫరా చేయుచున్న కాంట్రాక్టరు శ్రీ కె. పాండురంగారావు గారిని కోరడమైనది. మరియు సదరు కాలము అక్టోబరు నెలకు సంబందించిన ఖర్చును 01-10-14 నుండి 31.12.14 వరకు మంజూరు కాబడిన అంచనాల మొత్తము నుండి మినహాయించు లాగున ది.26.10.14 న కమీషనరుగారి అనువతి పొందుట జరిగినది. సదరు మంచినీటి సరఫరా కాలము అనగా ది.01.07.2014 నుండి 30.09.2014 వరకు రూ.19.30 లక్షలు మరియు ది.01.10.2014 నుండి 31.10.2014 వరకు రూ.6.50 లక్షలు మొత్తం కలిపి అంచనా రూ. 25.80 లక్షలు అయినవి. సదరు కాలములకు నిర్ణయించ బడిన ట్రిప్పుల ననుసరించి కాంట్రాక్టరు మంచినీటిని సరఫరా చేయుట జరిగినది. సదరు కాలములో తోలిన ట్రిప్పుల ననుసరించి మరియు టెండరు లెస్సు 5% ద్వారా రివైజుడు అంచనా విలువ రూ.23.30 లక్షలు అగును.

కావున విజయవాడ నగరపాలక సంస్థ జక్కంపూడి JNNURM హౌసింగు కాలనీలోని బలహీన వర్గాల కుటుంబములకు మంచినీటిని సరఫరా చేయుటకు ది.01.07.2014 నుండి 31.10.2014 వరకు 4 నెలల కాలమునకు తయారు చేయబడిన రివైజుడు అంచనాలు రూ.23.30 లక్షల మొత్తమును మంజూరు చేయుటకు మరియు మంచి నీటిని సరపరా చేయుట అత్యవసరమైనందున అప్పటికే టెండరు దక్కించుకొనిన

శ్రీ కె. పాండురంగారావు, కాంట్రాక్టరు గారిచే మంచి నీటి సరఫరా 01-10-14 నుండి 31.10.14 కాలమునకు కూడా మంచినీటి సరఫరా చేసినందున ముందుగా ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E12-127759/14)

3/250- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నరకబడిన చెట్లు మరియు వివిధ సందర్భములలో తొలగింపబడిన వివిధ రకాలైన చెట్లను నరికి తొలగించగా వచ్చిన వంట చెరకును నగరపాలక సంస్థ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేతం వెనుక గల ఖాళీ స్థలము నందు నిలువ చేయడమైనది. సదరు వంట చెరకు సుమారు 74 టన్నులు ఉండవచ్చునని అంచనా వేయడమైనది. కలప విలువ టన్నుకు రూ.1800/-లుగా ఆఫీసు రేటు నిర్ణయించడమైనది. సదరు కలపను ది.17-12-2014 ఉదయం 11 గం.లకు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం వెనుక టెండర్ కం బహిరంగ వేలము వేయగా టెండరు నందు ఎవరూ పాల్గొనియుండలేదు. కాగా సదరు వేలము నందు 49 మంది బహిరంగ వేలములో పాల్గొనియున్నారు సదరు పాటదారులు టన్నుకు 1800/- చాలా ఎక్కువని రేటు తగ్గించమని కోరగా సదరు అభ్యర్ధన అంగీకరించి యుండలేదు. కాగా మరియొక పర్యాయము ది.30-12-2014న మరల టెండరు కం బహిరంగ వేలము నిర్వహించగా టెండరు నందు ఎవరూ పాల్గొని యుండలేదు. సదరు బహిరంగ వేలములో 25 మంది పాటదారులు పాల్గొనియున్నారు వారిలో శ్రీ అబ్దుల్ ఖాదర్ అను వారు మాత్రమే ఆఫీసు రేటు పై రూ.50/- అధికముగా అనగా టన్నుకు రూ.1850/-లకు పాట పాడియున్నారు. మిగిలిన పాటదారులు ఎవ్వరూ పాట పాడియుండలేదు కావున శ్రీ అబ్దుల్ ఖాదర్ గారికి టన్నుకు రూ.1850/- రేటుపై 74 టన్నులకుగాను రూ.1,24,900/- ముందస్తుగా ఏక మొత్తముగా (డిపాజిట్ రూ.12,000/-లు మినహాయించి) కట్టవలసినదిగా తెలియచేయుచూ సదరు మొత్తము నగరపాలక సంస్థకు కట్టిన పిమ్మట సదరు కలపను వారికి స్వాధీనము చేయుటకై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది
(Rc.H1-158045/14)

4/251- ది.08-10-2011వ తేదీన మరణించిన కె.సాంబశివరావు, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్‌కి వారి భార్య అయిన శ్రీమతి కె.పద్మావతి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/002835/S.P/10-11/P-2/2014-15, తేది.28-11-2014 నందు ఈ దిగువ తెల్పిన సవరించిన కుటుంబ పించను లాభములను చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) సవరించిన కుటుంబ పించను రూ.8,048/-ల చొప్పున ది.08-10-2011 నుండి,
1) సవరించిన కుటుంబ పింఛను రూ.8,048/- పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.23-03-2017 వరకు ఏది ముందైతే అంత వరకు, ఆ తదుపరి ది:24-03-2017 నుండి నెలకు రూ.4,980/-లు చొప్పున శ్రీమతి కె.పద్మావతి, W/o లేటు కె.సాంబశివరావు, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్‌కి చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి కె.పద్మావతి, W/o లేటు కె.సాంబశివరావు, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్‌కి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-144968/2014)

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘు ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘు సభ్యులకు.
నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" కమీషనరు గారి టేబులునకు,
" నోటీసు బోర్డునకు.

**మేయరు మరియు స్థాయీ సంఘ ఛైర్‌మన్ గారి ఆమోదముతో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

5/252- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.01-01-2015 నుండి ది.19-01-2015తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

6/253 - శ్రీ గుర్రం సుబ్బారావు, పబ్లిక్ హెల్త్ వర్కరు, కోడ్ నెం.2284 గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("COPD SEVERE PAH CO2 NAROCOSIS") ఆంధ్రా హాస్పిటల్స్, ప్రకాశం రోడ్డు, విజయవాడ నందు ది.20-12-2013 నుండి ది.30-12-2013 వరకు చికిత్స పొందుట వలన రూ.81,161/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రియింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలుపరచినారు. సదరు బిల్లులను స్కృటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి పంపగా వారు లేఖ నెం.L.Dis.31555/1MA-A/2014, తేది: 26-08-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.68,811/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున, సదరు మొత్తము రూ.68,811/-లు శ్రీ గుర్రం సుబ్బారావు, పబ్లిక్ హెల్త్ వర్కరు, కోడ్ నెం.2284 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F11-130693/14)

7/254 - శ్రీ సి.హెచ్.శేషుకుమార్, పబ్లిక్ హెల్త్ వర్కరు, తన తల్లిగారైన శ్రీమతి సి.హెచ్.లక్ష్మీ కుమారి గారి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("క్యాన్సర్") సిటీ క్యాన్సర్ సెంటర్, విజయవాడ నందు ది.10-04-2014 నుండి ది.13-05-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.1,51,556/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రియింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలుపరచినారు. సదరు బిల్లులను స్కృటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి పంపగా వారు లేఖ నెం.L.Dis.28705(1)MA-C/2014, తేది: 29-07-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,51,356/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున, సదరు మొత్తము రూ.1,51,356/-లు శ్రీ సి.హెచ్.శేషుకుమార్, పబ్లిక్ హెల్త్ వర్కరు, కోడ్ నెం.6108 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F11-126105/14)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" కమీషనరు గారి టేబులునకు,
" నోటీసు బోర్డునకు.

## పు ర ప రి పా ల నా శా ఖ

| నుండి | టు |
|---|---|
| శ్రీ జి. నాగరాజు, బి.ఏ., | గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్ |
| అదనపు కమీషనర్ (జనరల్) | మరియు మేయరు గారికి |
| మరియు సెక్రటరీ ఇన్‌ఛార్జి, | మరియు స్థాయీ సంఘ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | సభ్యులకు, |
| విజయవాడ. | విజయవాడ నగరపాలక సంస్థ, |
| | విజయవాడ. |

తేది: -01-2015

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.22-01-2015 గురువారము ఉదయం గం.11.00లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ

నకలు: డిప్యూటీ మేయరు గారికి.

ఇన్‌ఛార్జి.

,, : అందరు అధికారులకు.

,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

## ది.22-01-2015న ఉదయం గం.11.00లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

| | | |
|---|---|---|
| 1/248 | - | ధృవీకరించడమైనది. |
| 2/249 | - | ఆమోదించడమైనది. |
| 3/250 | - | ఆమోదించడమైనది. |
| 4/251 | -- | ఆమోదించడమైనది. |
| | **అదనపు అంశములపై తీర్మానములు** | |
| 5/252 | -- | ఆమోదించడమైనది. |
| 6/253 | -- | ఆమోదించడమైనది. |
| 7/254 | -- | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| జి. నాగరాజు, | సం./- కోనేరు శ్రీధర్, |
| అదనపు కమీషనర్ (జనరల్) | మేయరు మరియు స్థాయీ సంఘ ఛైర్మన్, |
| మరియు సెక్రటరీ ఇన్‌ఛార్జి, | విజయవాడ నగరపాలక సంస్థ, |
| విజయవాడ నగరపాలక సంస్థ, | విజయవాడ. |
| విజయవాడ. | |

// నకలు //

ఎజెండాలోని 5/252వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది.01-01-2015 నుండి 19-01-2015వ తేదితో ముగియు మాసాంతరపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 01-01-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 19-01-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 110061130 | 78451623 | 188512753 | 77093277 | 111419476 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 8161283 | 0 | 8161283 | 0 | 8161283 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 90229427 | 0 | 90229427 | 30000000 | 60229427 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 6285816 | 47319000 | 53604816 | 19296918 | 34307898 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 42107506 | 0 | 42107506 | 1302030 | 40805476 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 218947684 | 710582 | 219658266 | 21280698 | 198377568 |
| c) ఎడ్యుకేషను ఫండ్స్ | 9587207 | 0 | 9587207 | 0 | 9587207 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1305298 | 0 | 1305298 | 0 | 1305298 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృద్ధియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 244572 | 0 | 244572 | 0 | 244572 |
| k) ఎసిడిపి | 6193421 | 1106499 | 7299920 | 915932 | 6383988 |
| l) రోడ్డు గ్రాంట్ | 51463214 | 0 | 51463214 | 1172386 | 50290828 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 43969877 | 0 | 43969877 | 2013663 | 41956214 |

| దీ.01-01-2015 నుండి దీ.19-01-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | **మొత్తం** |
| ట్యాక్సులు | 13443373 |
| ఇతర పన్నులు | 34853250 |
| స్టాంపు డ్యూటీ | 30155000 |
| **మొత్తం రూ.** | **78451623** |
| **ఖర్చులు** | |
| **ఎస్టాబ్లిష్మెంట్** | |
| ఉద్యోగుల జీత భత్యములు | 58979293 |
| టైం స్కేల్ ఎన్.యం.ఆర్.శాలరీస్ | 2439836 |
| స్కూల్ కంటెంజెంట్ వేతనములు | 367428 |
| పెన్షనర్ల ఖర్చులు | 562767 |
| **పరిపాలన మరియు నిర్వాహణ ఖర్చు** | |
| కాంట్రాక్టు ఉద్యోగుల వేతనములు | 532524 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | 2956647 |
| ఇన్కమ్ ట్యాక్సు | 59878 |
| వ్యాట్ | 81254 |
| లేబర్ సెస్సు | 10806 |
| ఆయిల్ బిల్స్ | 2592264 |
| స్టేషనరీ ఖర్చులు | 144640 |
| పిఆర్ఓ సెక్షన్ బిల్లులు | 51634 |
| కాంట్రాక్టు వర్కు బిల్లులు | 7661072 |
| ట్రావెలింగ్ ఎక్స్పెన్సెస్ | 182635 |
| గౌరవ మేయరు, డిప్యూటీ మేయరు మరియు కార్పోరేటర్లు యొక్క గౌరవ వేతనములు | 262200 |
| వాయిస్ సెక్షన్ బిల్స్ | 108399 |
| మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు | 100000 |
| **మొత్తం రూ.** | **77093277** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.